


TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 129 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 15 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ



- కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కార్యాలయానికి వెళ్లిన సీఎం, మంత్రి శ్రీధర్ బాబు
- సంస్థ చైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సీఎం
- మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ

**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు వెళ్లారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదు పాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరిన్ని విభాగాల్లో పెట్టు బడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టు బడులు పెట్టాలన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను...సంస్థ పురోగతి, ఇతర అంశాల పై అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీకి రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 17న ఢిల్లీకి వెళ్లనున్నారు. 17న ఢిల్లీలో సీడబ్ల్యూసీ వర్కింగ్ కమిటీ సమావేశం ఉంది. ఈ సమావేశానికి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఆయనతో పాటు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పార్టీ నేత వంశీచంద్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారు.

# ఐటీ, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ పాలసీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- చంద్రబాబుకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన అధికారులు
- ఎలక్ట్రానిక్స్ పాలసీపై సంతృప్తి వ్యక్తం చేసిన చంద్రబాబు
- డ్రోన్ పాలసీ, ఐటీ పాలసీ మెరుగుపర్చాలని సూచన



**అమరావతి / శాసనసభ :** సీఎం చంద్రబాబు నేడు డ్రోన్ పాలసీ, ఎలక్ట్రానిక్స్, ఐటీ రంగాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన పాలసీలపై ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాలసీలు, ఆయా రంగాల్లో ఉన్న నిపుణులతో చర్చించి కొత్త పాలసీలు రూపొందించినట్టు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ పాలసీపై చర్చించిన ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే క్యాబినెట్ లో ఎలక్ట్రానిక్ పాలసీని తీసుకురావాలని సూచించారు. అదే విధంగా ఐటీ పాలసీ, డ్రోన్ పాలసీపైనా ముఖ్యమంత్రి చర్చించారు. వీటిని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈనెల 22, 23వ తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహిస్తుండడం తెలిసిందే. దీనిపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్ర సివిల్ ఏవియేషన్ శాఖ భాగస్వామ్యంతో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఈ సమ్మిట్ ను నిర్వహిస్తోంది.

## పండుగ సమయంలో బస్సు ఛార్జీలు అధికంగా వసూలు చేయడం దుర్మార్గం

- బతుకమ్మ, దసరాకు సొంతూళ్లకు వెళ్లిన వారి నుంచి ముక్కుపిండి వసూలు చేశారన్న హరీశ్ రావు
- జేబీఎస్ నుంచి సిద్దిపేటకు రూ.200 వసూలుద చేశారన్న హరీశ్ రావు
- హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు రూ.420 వసూలు చేశారని ఆగ్రహం


2

## ఆర్టీసీ ఛార్జీలు పెంచారా.. క్లారిటీ ఇచ్చిన సజ్జనార్..!


2

## స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు..



**శాసనసభ / హైదరాబాద్ :** లోకల్ బాడి ఎన్నికలను సాధ్యమైనంత తొందరగా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం, స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50 వేల వరకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయన్నారు. పదేళ్లలో బీర్ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత, కాంగ్రెస్ 9 నెలల్లో ఇచ్చిన రుణ మాఫీ ఎంతో రైతులు గుర్తించాలని సూచించారు. సోషల్ మీడియాని సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారని పీసీసీ చీఫ్ మండిపడ్డారు. పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని... ఇది తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బి అర్ ఎస్ కు నష్టం చేకూరుస్తుందని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ప్రజలను మభ్య పెడుతున్నాయన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని తెలిపారు. హైడ్రా, మూసి ప్రక్షాళన విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేశారు. పేదలకు అన్యాయం జరగనివ్వమని తెలిపారు.

## ఉక్కు పిడికిలితో సమాధానం చెప్తాం..వారికి మంత్రి కొండా సురేఖ మాస్ వార్నింగ్!



**శాసనసభ /హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. తాజాగా వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ కుర్చీలో కూర్చున్న ఘటనతో పాటు, తన అనుచరులను విడిపించుకోవాలని హుకుం చెలాయించిన సురేఖకు పరాభవం ఎదురైందని వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఈ క్రమంలో తాజా పరిణామాలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు.

మిగతా »»2లో

## ఇరు దేశాల మధ్య ముదురుతున్న వివాదం.. కెనడా దౌత్యవేత్తకు భారత్ సమన్లు



**ఢిల్లీ / శాసనసభ :** భారత్–కెనడా మధ్య సంబంధాలు మరింత దిగజారుతున్నాయి. కెనాడా అనుసరిస్తున్న విధానాలు తీవ్ర విదాదాలకు దారితీస్తోంది. ఖలీస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను అనుమానితుల జాబితాలో చేర్చింది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారుతున్నాయి.

మిగతా »»2లో

## ముత్యాలమ్మ ఆలయం ఘటన... తీవ్రంగా స్పందించిన కేటీఆర్

- సికింద్రాబాద్‌లో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడు
- ఇలాంటి ఘటనలు నగరానికి మచ్చను తీసుకువస్తాయన్న కేటీఆర్
- ఇలాంటి దుర్మార్గులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్


2

# గుండెల్లో రైళ్లు!


2లో

శాసనసభ
తెలుగు దినపత్రిక



## రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు.. నవంబర్1 నుంచి బీజేపీ ఉద్యమ బాట..



**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2014 లో బీజేపీ సభ్యత్వ సేకరణ తర్వాత 2024 లో చేస్తున్నామన్నారు.సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. నూతనంగా గ్రామీణ మండల జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీ సేకరణ ఏర్పాటు చేస్తామన్నారు. నవంబర్ 1 నుంచి బీజేపీ ఉద్యమ బాట పట్టనుందన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 10 సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం వెనుకబడిందన్నారు. రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ సరిగా పథకాలు అమలు కాలేదని ఆరోపించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ తరహాలోనే వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి విమర్శించారు. పేదలకు ఇల్లు కట్టకుండా పేదల ఇళ్లను కోల్పున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదన్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం కూడగట్టుకుందని తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేశారని%ొా% కాంగ్రెస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో రూ.లక్ష 80 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఇంతవరకు డీపీఆర్ తయారు చేయలేదన్నారు. కాంగ్రెస్‌పై వ్యతిరేకతతోనే హర్యానా రాష్ట్రంలో బీజేపీకి ప్రజలు పట్ట కట్టారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకరించకుండా కూడా ముందుకు పోనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ లో బీజేపీకి గణనీయంగా ఓట్ల శాతం పెరిగిందని పార్టీని కొనియాడారు. ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీకి అధిక ఓట్లు రావడం విశేషమన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

### పండుగ సమయంలో బస్సు ఛార్జీలు

# అధికంగా వసూలు చేయడం దుర్మార్గం

దసరా పండుగపూట ఆర్టీసీ బస్సు ఛార్జీలను అధికంగా వసూలు చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఇందుకు సంబంధించి హన్మకొండ – ఉప్పల్ క్రాస్ రోడ్స్, సిద్దిపేట – జూబ్లీ బస్ స్టాండ్‌కు ప్రయాణికులు ప్రయాణించిన బస్ టిక్కెట్లను ట్వీట్‌లో జత పరిచారు. పండుగ సమయంలో అధికంగా వసూలు చేశారన్నారు.ఆర్టీసీ టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.టిక్కెట్ ధర రూ.140తో జేబీఎస్ నుండి సిద్దిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ.200 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అలాగే, హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ.300 ఉంటే, పండుగ సమయంలో చార్జీని రూ.420కు పెంచారన్నారు.“పండుగ సమయంలో కనీసం బస్సుల సంఖ్య పెంచకుండా, టిక్కెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజాపాలన ముఖ్యమంత్రి గారు?” అంటూ ట్వీట్ చేశారు.

## ఇరు దేశాల మధ్య ముదురుతున్న వివాదం.. కెనడా దౌత్యవేత్తకు భారత్ సమన్లు

సంజయ్ కుమార్ వర్మను హత్య కేసులో అనుమానితుడిగా చేర్చడంపై భారత్ మండిపడుతోంది. దీంతో కెనడా దౌత్యవేత్త స్టీవర్ట్ వీలర్‌కు భారత విదేశాంగశాఖ సమన్లు జారీ చేసింది. కెనడా విధానాన్ని అసంబద్ధ చర్యగా భారత్ ఆరోపించింది. 2023లో కెనడా ప్రధాని ట్రూడో ఆరోపణలు చేసిన నాటి నుంచి వాటికి సంబంధించి ఎటువంటి ఆధారాలను భారత్‌తో పంచుకోలేదని విదేశాంగశాఖ వెల్లడించింది. ఇప్పటికే తాము పలు మార్లు ఆ దేశ సర్కారును అభ్యర్థించామని వెల్లడించింది. రాజకీయ లబ్ధికోసమే తాజాగా ఎటువంటి ఆధారాలు లేకుండా భారత్‌పై విమర్శలు చేస్తున్నట్లుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. 2018 నుంచే భారత్‌తో ప్రధాని ట్రూడో ఘర్షణాత్మక వైఖరిని అవలంభిస్తున్నట్లు ఆధారాలున్నాయ విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది.ఇదిలా ఉంటే ఇటీవల ఆసియాన్ సమావేశాల సందర్భంగా లావోస్‌లో భారత ప్రధాని మోడీ, కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయినట్టు సమాచారం. అయితే ఇరువురి మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని భారత్ స్పష్టంచేసింది. కేవలం వారిద్దరూ ఎదురుపడ్డారని భారత్ అధికారులు తెలిపారు.

## ముత్యాలమ్మ ఆలయం ఘటన... తీవ్రంగా స్పందించిన కేటీఆర్

సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహం పట్ల దారుణంగా ప్రవర్తించిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ అంశంపై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ ఘటనను ఆయన ఖండించారు.సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపై జరిగిన దాడి తీవ్రకలకలం రేపుతోందని పేర్కొన్నారు. ఇలాంటి తెలివితక్కువ చర్యలు మన హైదరాబాద్ నగరం సహనశీలతకు మచ్చను తీసుకు వస్తాయన్నారు. ఇలాంటి దుర్మార్గానికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా శాంతిభద్రతలు దిగజారుతున్నాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.ఏం జరిగింది? సికింద్రాబాద్ కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో ఓ దుండగుడు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. ఈ విషయం తెలియడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకున్నారు. స్థానికులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసేముందు నిందితుడు ఆలయం గేట్‌ను కాలితో తన్ని లోపలకు వెళ్లాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు సీసీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి.

( మొదటి పేజీ తరువాయి )

## ఆర్టీసీ ఛార్జీలు పెంచారా.. క్లారిటీ ఇచ్చిన సజ్జనార్..!

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టికెట్ ధరలు పెంచినట్లు వస్తున్న వార్తలపై స్పందించింది. బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ విపరీతంగా టికెట్ ధరలు పెంచిందని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.జీవో ప్రకారం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలను సంస్థ సవరించిందన పేర్కొన్నారు. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు లేదని ప్రకటించారు. ప్రధాన పండుగులైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది సందర్భంలో హైదరాబాద్ నుంచి భారీగా ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు.వారికి ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఉండేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఈ క్రమంలో సిటీ బస్సులను జిల్లాలకు పంపుతుంది. వెళ్లేటప్పుడు ఫూల్ గా వెళ్లిన బస్సులు వచ్చేటప్పుడు ఖాళాగా వస్తాయి. అందుకే ప్రత్యేక బస్సుల కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలు సవరించుకోవచ్చని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని పేర్కొన్నారు. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చిందని వివరించారు.ఉదాహరణకు పండగల సమయంలో జేబీఎస్ నుంచి కరీంనగర్ కు వెళ్లే ప్రయాణికులు భారీగా ఉంటారు. వీరి కోసం ప్రత్యేక బస్సులు ఆర్టీసీ నడుపుతుంది. కరీంనగర్ వెళ్లేటప్పుడు బస్ పూర్తిగా నిండి వెళ్తోంది. కాని తిరిగి హైదరాబాద్ వచ్చేటప్పుడు ఎవరు ఎక్కడం లేదు. తిరిగి వచ్చే సమయంలో డీజిల్ ఖర్చుల కోసం టికెట్ ధరలు పెంచారు. ఇది కేవలం ప్రత్యేక బస్సులకు మాత్రమే. మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్సుల్లో 25 శాతం మేర రద్దీ పెరిగిందిని ఆర్టీసీ పేర్కొంది. గతంతో పోల్చితే సంక్రాంతి, రాఖీ పౌర్ణమి, తదితర పండుగలకు బస్సుల్లో ప్రయాణాలు పెరిగాయని గుర్తు చేసింది. ఆయా సమయాల్లో ఒకవైపే రద్దీ ఎక్కువగా ఉంటోంది. తిరుగు ప్రయాణంలో బస్సులన్నీ ఖాళీగా వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయా పండుగుల్లో నడిచే స్పెషల్ బస్సులకు చార్జీలను జీవో ప్రకారం సవరించడం జరుగుతోందని తెలిపింది. టీజీఎస్‌ఆర్టీసీలో ప్రస్తుతం 9 వేలకు పైగా బస్సులు సేవలందిస్తున్నాయని.. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతున్నట్లు పేర్కొంది. ఆ 500 స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీల సవరణ చేసినట్ల... మిగతా 8500 రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది.

## ఉక్కు పిడికిలితో సమాధానం చెప్తాం..వారికి మంత్రి కొండా సురేఖ మాస్ వార్నింగ్!

వారిని హెచ్చరించిన మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ కార్యకర్తలు కొండ అనుచరులను అణచివేయాలని చూస్తే ఊరుకోబోమని ఉక్కు పిడికిలితో సమాధానం చెబుతామని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు తన రాకను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని కొండా సురేఖ ఖండించారు. గీసుకొండ పోలీస్ స్టేషన్లో ఏదో జరిగిందని తప్పుగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.పోలీస్ స్టేషన్ కు వెళ్తే తప్పా కొండ కుటుంబం అంటే గిట్టని కొందరు వ్యక్తులు నీతిమాలిన పనులు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రాణప్రదంగా భావించే తమ పైన బురద చల్లడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. తన అనుచరులను గీసుకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తెలిసి అక్కడికి వెళ్లానని ఇందులో తప్పేముందో చెప్పాలని ప్రశ్నించారు. ఏం జరిగిందో తెలుసుకోవడానికి స్టేషన్ కు వెళ్లానని చెప్పిన కొండా సురేఖ అంతకుమించి అక్కడ ఏమీ జరగలేదని వివరించారు.కొండా సురేఖ వర్సెస్ రేవూరి ప్రకాష్ రెడ్డి తమ అనుచరులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. కాగా మంత్రి కొండా సురేఖ వర్సెస్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టలేదని, ధర్మారం గ్రామంలోరేవూరి ఫ్లెక్సీలను చించి వేశారని రేవూరి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవూరి కొండా వర్గీయుల మధ్య ఘర్షణ, దాడులు, కేసులు రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులకు కొండా వర్గీయులకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయులపై కొండా వర్గీయులు దాడి చెయ్యటంతో, బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దాడికి పాల్పడిన కొండా సురేఖ వర్గీయులను ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ లో వీరిపైన కేసు నమోదు అయ్యింది. దీంతో కొండా వర్గీయులు ధర్మారం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేశారు.పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ కుర్చీలో కూర్చున్న సురేఖ ఇక తన అనుచరుల అరెస్ట్ తో హుటాహుటిన నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ అకారణంగా అరెస్ట్ చేసిన తమ అనుచరులను విడుదల చెయ్యాలని పోలీసులను కోరారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మంత్రి కొండా సురేఖ సీఐ సీట్లో కూర్చోవటం కూడా మరో వివాదంగా మారింది.కొండా సురేఖతో మాట్లాడిన సీపీ కొండా సురేఖ గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన క్రమంలో హుటాహుటిన సీపీ అంబర్ కిషోర్ ఝా కూడా గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొండా సురేఖతో మాట్లాడారు. తమ వారిపైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో సీపీ చర్యలు తీసుకుంటామని చెప్పటంతో సురేఖ శాంతించారు. అయితే కొండా సురేఖ తన అనుచరులను విడుదల చెయ్యాలని చెప్పినప్పటికీ వారిమీద నమోదైన కేసుల నేపథ్యంలో పోలీసులు వారిని విడిచిపెట్టలేదు.

# గుండెల్లో రైళ్లు!

- వరుస ప్రమాదాలతో భీతిల్లుతున్న ప్రయాణికులు
- నివారించకపోతే.. రైల్వేపై నమ్మకం పోతుంది
- సిగ్నలింగ్, ట్రాక్ ఛేంజ్ సందర్భాలలోనే ఎక్కువ ప్రమాదాలు
- ప్రయాణికులకు రక్షణ కల్పించలేకపోతున్న ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు
- ఆధునిక టెక్నాలజీ చెంత ఉన్నా ప్రమాదాలకు చెక్ పెట్టలేరా?

రైలు ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ అధికారులు సరికొత్త వాదనలకు తెరదీస్తున్నారు. రైల్వే ఎదుర్కొంటున్న సమస్యలను పక్కదారి పట్టించేలా.. ఒక్కో ప్రమాదం ఒక్కో వాదన తెరపైకి వస్తోంది. తాజాగా చెన్నై రైలు ప్రమాదంలో కుట్ర కోణం ఉందని వాదిస్తున్నారు. ఇటీవల కాలంలో జరిగిన పలు ఘటనల దృష్ట్యా సిగ్నలింగ్ ఆధారిత సమస్యలు తలెత్తుతున్నాయి. దాంతోపాటుగా ట్రాక్ నుంచి రైలు మారే సందర్భంలో కూడా సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ రెండింటి కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయన్నది ఇటీవల పలు ప్రమాదాలను చూస్తే అర్థమౌతోంది.ఫ బాలాసోర్ ఉదంతం తర్వాత దేశంలోనే రెండో అతిపెద్ద జంక్షన్ అయిన విజయవాడ డివిజన్ పరిధిలో ట్రాక్ దృఢత్వాన్ని పెంచే పనులు, ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. నాన్ ఇంటర్ లాకింగ్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. భద్రత విషయంలో రాజీలేకుండా పనిచేస్తున్నారు. దీంతో భారీ సంఖ్యలో రైళ్లను కూడా రద్దు చేస్తున్నారు.ఫ చెన్నయ్ ఘోర దుర్ఘటనతో విజయవాడ డివిజన్ ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. విజయవాడ నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణాలు చేసేది చెన్నైకే.. విజయవాడ డివిజన్ పరిధిలో నడిచే రైళ్లు అత్యధికంగా చెన్నైకే కావటం గమనార్హం. ఆ తర్వాతే సికింద్రాబాద్, బెంగళూరు, విశాఖపట్నంలకు రాకపోకలు సాగిస్తుంటారు. పండగ ముందు చెన్నై ప్రమాదంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. టెక్నాలజీ విస్తరిస్తున్న తరుణంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఎల్‌హెచ్‌బీ బోగీలు వచ్చిన తర్వాత రైళ్లు గుద్దుకున్నా బోగీలు బ్యాలెన్స్ తప్పవని, ప్రయాణికులకు భద్రత ఉంటుందని చెబుతున్నా.. బాలాసోర్ ఉదంతంలో ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు కూడా ప్రయాణికుల ప్రాణాలను నిలపలేకపోయాయి. ప్రమాదాలను నివారించే కవచ్ వంటి రక్షణాత్మక వ్యవస్థలు కూడా చాలా పరిమితంగానే అమలు చేయటం జరిగింది. వరుస ప్రమాదాలతో రైల్వే ప్రతిష్ఠ మసకబారుతోంది. ప్రయాణికులకు భద్రతను కల్పించకపోతే రానున్న రోజుల్లో రైలు ప్రయాణికులు దూరమయ్యే పరిస్థితి నెలకొంటుంది. ప్రయాణికుల సేఫ్టీ కోసం మరింతగా అధికారులు ఆధునిక టెక్నాలజీని వినియోగించాల్సిన అవసరం ఉంది.

## కేటీఆర్ కు చేదు అనుభం.. గో బ్యాక్ అంటూ నినాదాలు..



**శాసనసభ / హైదరాబాద్ :** మానవహక్కుల ఉద్యమకారుడు సాయి బాబాకు పౌర హక్కులు, ప్రజా సంఘాల నేతలు ఘన నివాళి అర్పించారు. ఈ క్రమంలోనే పలు రాజకీయ పార్టీలకు చెందిన వారు కూడా నివాళులు అర్పించేందుకు వచ్చారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సాయి బాబా భౌతిక దేహానికి నివాళులు అర్పించడానికి వచ్చారు. ఈ క్రమంలోనే పలువురు ఉద్యమకారులు, పౌరహక్కుల సంఘాల నేతలు కేటీఆర్ ను అడ్డుకున్నారు. గో బ్యాక్ కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. వారికి అక్కడున్న వారు సద్దిచెప్పే ప్రయత్నం చేశారు.అయినప్పటికీ నినాదాలు ఆగలేదు. కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు పౌరహక్కుల నేతలు, ఉద్యమకారులపై కేసులు పెట్టారని వారు ఆరోపంచారు. ఉపా వంటి కేసులు కూడా నమోదు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రొఫెసర్ హరగోపాల్, కోదండరాం, విమలక్క వంటి వారిపై కేసులు పెట్టలేదా అని నిలదీశారు. అయితే కేటీఆర్ సాయి బాబా మృతదేహానికి నివాళులు అర్పించి మౌనంగా వెళ్లిపోయారు. సోమవారం సాయిబాబా భౌతిక కాయాన్ని నిమ్స్ హాస్పిటల్ నుంచి అసెంబ్లీ ముందున్న గన్ పార్క్ దగ్గరకు తీసుకొచ్చారు.గన్ పార్క్ లో సాయిబాబాకు పాటలతో ఉద్యమ నివాళులు అర్పించారు. సాయిబాబా పార్థివదేహాన్ని గాంధీ మెడికల్ కాలేజ్ కి డొనేట్ చేయనున్నారు. ఇప్పటికే ఆయన కళ్ళను %ాఎ% ప్రసాద్ కంటి హాస్పిటల్ కు దానం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సాయి బాబా అక్టోబర్ 11న తుది శ్వాస విడిచారు. సాయిబాబాకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో 2014లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గడ్చిరోలి సెషన్స్ కోర్టు ఆయనకు జీవిత ఖైదు విధించింది. సాయి బాబా 9 ఏళ్లపాటు జైలులోనే ఉన్నారు.సుప్రీకోర్టు ఆదేశాలతో మళ్లీ విచారణ చేపట్టిన బాంబే హైకోర్టు.. సాయి బాబాను నిర్ధోషిగా ప్రకటిస్తూ తీర్పు చెప్పింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. అయితే అప్పటికే ఆయన పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. తాజాగా తీవ్రంగా అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు.నిమ్స్ లో చికిత్స పొందుతున్న ఆయన మరణించారు.

### సినీ ఇండస్ట్రీపై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ సినీ పరిశ్రమ దేశానికే కాక ప్రపంచ స్థాయికి ఎదిగి శాసించేలాగా మారాలని అన్నారు. గద్దర్ సినీ అవార్డుల కమిటీ తొలి సమావేశంలో పాల్గొన్న స,దర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ సమాజాన్ని గద్దర్ తన ఆట, మాట, పాట ద్వారా ప్రభావితం చేశారని, తెలంగాణకు ఆయన ప్రతిరూపం అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, భావోద్వేగాన్ని పొడుస్తున్న పొద్దు మీద... పాట ద్వారా మొత్తం సమాజాన్ని ఉర్రూతలూగించారని, ఈ శతాబ్దంలో అలాంటి కళాకారులు పుడతారని తాను భావించడం లేదని, అందుకే ఆయన ఓ లెజెండ్ అని ప్రశంసించారు. “తెలంగాణ అంటేనే ఆట, పాట.. ఇక్కడ బాధ వచ్చినా... సంతోషం వచ్చినా... పాట ద్వారానే వ్యక్తపరుస్తాం” అని డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆట పాటలను ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని అన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామంలో చూసినా గద్దర్‌లాగే పాడాలని ప్రయత్నిస్తుంటారని, ఆయనను అనుకరిస్తుంటారని, అందుకే తెలంగాణ మొత్తానికే ఆయన ప్రతిరూపమన్నారు.అడవి, సినిమా, మానవ సమాజం, రాజ్యాంగం.. ఇలా అన్నింటా గద్దర్ తనదైన ముద్ర వేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తుచేశారు. తొలుత విప్లవోద్యమ బాటలో అడవిబాట పట్టినా కాలక్రమంలో దేశంలోని అన్ని సమస్యలకూ భారత రాజ్యాంగమే పరిష్కారమని భావించడమే కాక బలంగా విశ్వసించి దాన్ని విస్తృతంగా ప్రచారం చేశారని పేర్కొన్నారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరిట సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని కమిటీ సభ్యులకు డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని అవార్డుల తరహాలోనే అన్ని రంగాలకూ గద్దర్ అవార్డులు ఇచ్చుకోవచ్చున్నారు. సినీ పరిశ్రమలోని అందర్నీ గౌరవించుకోవాలి.. ప్రతీ అవార్డు గొప్పగా ఉండాలి... ఇదే రాష్ట్ర ప్రభుత్వం విధానమని స్పష్టం చేశారు. గద్దర్ అవార్డుల కార్యక్రమం గొప్ప పండుగలా జరగాలని, ఏ తేదీన జరపితే బాగుంటుందో ఆ రంగ ప్రముఖులుగా మీరు సూచిస్తే కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. గద్దర్‌ను అత్యంత ప్రీతిపాత్రమైన వ్యక్తిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, తెలంగాణ అంటేనే సాంస్కృతిక జీవనమని, ఈ సంస్కృతి చాలా గొప్పదని, అందర్నీ అక్కున చేర్చుకొని, ప్రేమించే సంస్కృతి ప్రత్యేకత అని అన్నారు. అసమానతలు, వైరుధ్యాల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు పోరాటం ద్వారా ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నారని వివరించారు. గద్దర్ సినీ అవార్డుల కమిటీ సభ్యులు బి.నర్సింగరావు, నటుడు తనికెళ్ల భరణి, నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, దిల్ రాజు, హరి శంకర్, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, గద్దర్ భార్య గుమ్మడి విమల, గద్దర్ కుమార్తె వెన్నెల తదితరులు ఈ సమావేశంలో పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కాన్సెప్ట్ అద్భుతమైనదంటూ సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో యాక్టింగ్ స్కిల్స్ నేర్పించేందుకు ప్రత్యేక కోర్సును ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎంకు సూచించారు. అన్ని అంశాలు పరిశీలించి ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీలో యాక్టింగ్, కల్చర్‌కు సంబంధించిన అంశాలకు చోటు కల్పించడంపై నిర్ణయం తీసుకుంటామని వారికి డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ విభాగం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ
మంగళవారం 15 అక్టోబర్ - 2024

# ఖజానాకు దసరా కిక్కు!



**శాసనసభ /హైదరాబాద్ :** రాష్ట్ర ఖజానాకు భారీ కిక్కు ఇచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు నమోదయ్యాయి. దసరా పండుగ నేపథ్యంలో శుక్ర, శని, ఆది, సోమవారాల్లో ఏకంగా రూ.1000కోట్లపైనే మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. మొత్తంగా ఈ నెల ప్రారంభం నుంచి 14వ తేదీ వరకు మద్యం అమ్మకాలు రూ. 1900 కోట్లకు చేరుకుంటాయని అధికారులు భావిస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం ఈ నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.852కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి.ఆ తర్వాత 11వ తేదీ ఒక్క రోజే సుమారుగా రూ.205కోట్ల మేర అమ్మకాలు జరిగినట్లు తేలింది. అంటే.. 11 రోజుల్లోనే రూ.1057 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి. ఇక, శని, ఆది, సోమ వారాలకు సంబంధించిన అమ్మకాలపై మంగళవారం మరింత స్పష్టత రానుంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మద్యం విక్రయాలు 6.55శాతం పెరిగినట్లు అంచనా వేస్తున్నారు.

# మరో విగ్రహం ధ్వంసం

## సికింద్రాబాద్ కుమ్మరిగూడలో ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం

## దుండగుణ్ని చితకబాదిన స్థానికులు

## హిందూ సంఘాల ఆందోళన

## మతోన్మాద శక్తుల కుట్రే: కిషన్‌రెడ్డి

## ఆలయంపై దాడి దుర్మార్గం: సంజయ్



**శాసనసభ /హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మరో విగ్రహ ధ్వంసం ఘటన చోటుచేసుకుంది. సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయం సమీపంలోని కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. పెద్ద శబ్దం రావడంతో మేల్కొన్న స్థానికులు వెంటనే నిందితుణ్ని పట్టుకొని చితకబాదారు. అనంతరం స్థానిక మార్కెట్ పోలీసులు అక్కడికి చేరుకోవడంతో నిందితుణ్ని వారికి అప్పగించారు. అతణ్ని ముంబైకి చెందిన సల్మాన్(30)గా గుర్తించారు. దాడిలో తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం అతణ్ని ఆసుపత్రికి తరలించారు.నిందితుడు మాట్లాడే స్థితిలో లేకపోవడంతో నగరానికి ఎందుకు వచ్చాడో, ఎక్కడ ఉంటున్నాడో, ఈ దుశ్చర్యకు ఒక్కడే పాల్పడ్డాడా, లేక మరికొందరు కూడా ఉన్నారా? అనే విషయాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. అంతకుముందు, ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ధ్వంసం సమాచారం తెలియగానే నగర పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఉత్తర మండలంతో పాటు ఇతర జోన్ల నుంచి భారీగా పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈలోపు స్థానిక ప్రజలు, భజరంగ్‌దళ్ తదితర హిందూ ధార్మిక సంఘాల నాయకులు, బీజేపీ కార్పొరేటర్లు, కార్యకర్తలు ఆలయం వద్దకు చేరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దేవాలయం వద్దకు చేరుకున్న బీజేపీ నాయకురాలు మాధవీలత కొద్దిసేపు అక్కడ ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఆందోళనకారుల్ని బొల్లారం పోలీసస్టేషన్‌కు తరలించారు.కొంతసేపటికి అక్కడకు చేరుకున్న నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ పరిస్థితిని సమీక్షించారు. ఘటనా స్థలాన్ని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాజీ మంత్రి తలసాని తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో హిందూ దేవాలయాలపై వరుస దాడులు మతోన్మాద శక్తుల పనేనని ఆరోపించారు. దర్యాప్తు చేపట్టి దీని వెనుక ఉన్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ముత్యాలమ్మ గుడిపై దుండుగులు దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఈ దేవాలయంపై పిచ్చోళ్లు దాడులు చేశారని పోలీసులు చెప్తున్నారని, మరీ ఆ పిచ్చోళ్లు హిందూ దేవాలయాల మీదనే ఎందుకు దాడి చేస్తున్నారని? ప్రశ్నించారు.ఇలాంటి దాడులు ఇతర మతాలకు సంబందించిన ఆలయాలపై జరిగితే పరిస్థితి ఇలాగే ఉండేదా? అని మండిపడ్డారు. దాడులు జరిగితే కాంగ్రెస్ నేతలు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. తాము వాస్తవాలు మాట్లాడితే బీజేపీ ఉగ్రవాదుల పార్టీ అని మల్లికార్జున ఖర్గే అనడం సిగ్గు చేటన్నారు. ప్రశాంతంగా ఉండే సికింద్రాబాద్‌లో ఇలాంటి ఘటనల వల్ల మత విద్వేషాలకు దారితీసే ప్రమాదం పొంచి ఉందని మాజీ మంత్రి తలసాని ఆందోళన వ్యక్తంచేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. తన సొంత నిధులతో విగ్రహాన్ని పునర్నిర్మిస్తానని ప్రకటించారు. దాడిని ఎంపీలు ఈటల, లక్ష్మణ్ ఖండించారు. ఆలయ ఘటనపై ఎంఐఎం పార్టీ స్పందించింది. దోషులు ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మొయినుద్దీన్ డిమాండ్ చేశారు.

# మేడిగడ్డకు మళ్లీ పరీక్షలు!

## వరద తగ్గిన తర్వాత పరీక్షలు చేసి, రిపోర్టులు ఇస్తేనే

## ఎన్‌డీఎస్‌ఏ నివేదిక తేల్చిచెప్పిన నిపుణుల కమిటీ



**శాసనసభ /హైదరాబాద్ :** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు వరద తగ్గుముఖం పట్టాక మళ్లీ పరీక్షలు చేయాలని 'జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ)' నిపుణుల కమిటీ స్పష్టం చేసింది.ఆ పరీక్షల ఫలితాలు వస్తేనే బ్యారేజీల భవితవ్యంపై పూర్తి నివేదికను అందించగలమని తేల్చిచెప్పింది. ఇటీవలే తుది నివేదిక కోసం ఢిల్లీలో నిపుణుల కమిటీతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు అధికారుల బృందం సమావేశమైన విషయం తెలిసిందే. బ్యారేజీల పునరుద్ధరణపై తుది నివేదికను అందించాలని మంత్రితో పాటు అధికారులు పదేపదే విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయింది. పూర్తిస్థాయిలో పరీక్షలు చేసి, ఫలితాలు అందించకపోతే నివేదికలు ఇవ్వలేమని ఎన్‌డీఎసఏ పునరుద్ఘాటించింది.కాగా, అన్నారం, సుందిళ్లలో నీటి నిల్వకు ఎన్‌డీఎసఏ అనుమతి ఇస్తే కన్నెపల్లి పంప్ హౌస్‌కు కొద్దిదూరంలో మట్టికట్ట కట్టి, దానిపై జియోట్యూబ్‌లతో రక్షణ కల్పించి, నీటిని నిలిపివేయడం ద్వారా అన్నారంలోకి, ఆ తర్వాత సుందిళ్లలోకి పంపింగ్ చేసి, రబీతో పాటు తాగునీటి అవసరాలు తీర్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే డిసెంబరు దాకా నివేదిక ఇచ్చేదే లేదని ఎన్‌డీఎసఏ తేల్చిచెప్పడం రాష్ట్రానికి ఇబ్బందికరంగా మారింది. ఇక ఇప్పటికిప్పుడు పరీక్షలు చేసే పరిస్థితులు కూడా లేవు. సుందిళ్లకు 9131 క్యూసెక్కులు, అన్నారం బ్యారేజీకి 5907 క్యూసెక్కులు, మేడిగడ్డకు 83,330 క్యూసెక్కుల వరద వస్తోంది. ఈ వరద ఇప్పట్లో తగ్గే అవకాశాల్లేవు. దీంతో వరద తగ్గితే అధికారులు నవంబరులో పరీక్షలకు ఉపక్రమించే అవకాశాలున్నాయి.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల అధ్యయన బాధ్యతను ఎన్‌డీఎసఏకు అప్పగించి, ప్రభుత్వం ఇరకాటంలో పడిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ఎగువ, దిగువ భాగంలో 8 నుంచి 9 మీటర్ల లోతులో డయాఫ్రం వాల్ మాదిరిగా ఆర్‌సీసీ లేదా షీట్‌పైల్స్‌తో కటాఫ్ వేస్తే సీపేజీలు తగ్గుముఖం పడతాయని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఆ తర్వాత బ్యారేజీల్లో పంప్‌హౌసల హెడ్‌లకు అందినంత మేర నీటి నిల్వలు చేసుకుంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిక్షేపంగా ఉంటాయని పేర్కొంటున్నారు. షీట్‌పైల్స్‌తో యుద్ధప్రాతిపదికన కటాఫలు వేసుకోవడం మేలని సూచిస్తున్నారు. అయితే ఎన్‌డీఎసఏ నివేదికపై ఆధారపడితే రబీలో సమస్యలు తప్పవనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్‌డీఎసఏ నిపుణుల కమిటీకి బాధ్యతలు అప్పగించడంతో ప్రభుత్వం బద్నాం అయ్యే పరిస్థితి ఏర్పడిందని పలువురు అధికారులు గుర్తుచేస్తున్నారు.

# కొడంగల్.. దశ తిరిగేలా

## సొంత నియోజకవర్గంపై రేవంత్ దృష్టి.. రూ.4,358 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం




**శాసనసభ /హైదరాబాద్ :** రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతంగా ఉన్న కొడంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు.మాజీ సీఎంలు ప్రాతినిథ్యం వహించిన గజ్వేల్, కుప్పం, పులివెందులను తలదన్నేలా సొంత నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. అందు కోసం కడా(కొడంగల్ అర్బన్ డెవల్‌పమెంట్ అథారిటీ) ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రగతికి శ్రీకారం చుట్టారు. కొడంగల్‌లో మెడికల్, ఇంజనీరింగ్, ఐటీఐ కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పరిశ్రమలు, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల ఏర్పాటుకు రూ.4,358.65 కోట్లు విడుదల చేశారు. వాటితో ఇప్పటికే పలు పనులు ప్రారంభం కాగా, కొన్ని టెండర్ దశలో ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. కొడంగల్, కోస్గి మునిసిపాలిటీల అభివృద్ధికి అదనంగా రూ.400 కోట్లు మంజూరయ్యేందుకు సిద్ధంగా ఉన్నాయి. పలు అభివృద్ధి పనులకు ఫిబ్రవరి 21, 2024న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి కోస్గిలో శంకుస్థాపన చేశారు. కృష్ణా–వికారాబాద్ రైల్వే లైన్ సర్వేతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరేందుకు అడుగు పడింది.

**విద్యా కేంద్రంగా అభివృద్ధి..**

విద్యలో వెనకబడిన కొడంగల్ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో భాగంగా కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి శివారులో మెడికల్, పశు వైద్య కళాశాలలు, నైపుణ్య అభివృద్ధి కేంద్రం.. కోస్గిలో ఇంజనీరింగ్ కళాశాల, దుద్యాల మండల పరిధిలోని హకీంపేట్‌లో ఐటీఐ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.. దౌల్తాబాద్, బొంరాసపేట్ మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలు, పాత కొడంగల్ పరిధిలో మినీ స్టేడియం, సమీకృత గురుకులాలల ఏర్పాటుకు కసరత్తులు చేపట్టారు.

**సాగుకు పెద్ద పీట..**

వ్యవసాయంపై ఆధారపడే ఈ ప్రాంత వాసులకు కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల పథకంతో లక్షా 30 వేల ఎకరాలకు సాగునీటితో పాటు తాగు నీరందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందు కోసం రూ.2,945.5 కోట్లు మంజూరు కావడంతో ఆ పనులు కొనసాగుతున్నాయి. పది రిజర్వాయర్లను నిర్మించి ఫేజ్–1లో మూడు నియోజకవర్గాల పరిధిలోని చెరువులను నింపి, ఆయకట్టు పెంచేందుకు కృషి చేస్తున్నారు.

**కడా ఏర్పాటుతో పనులు వేగవంతం..**

కొడంగల్ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో పనులు వేగవంతం అవుతున్నాయి. సీఎస్ శాంతికుమారి, ఓఎస్డీ చంద్రశేఖర్‌రెడ్డి తదితర రాష్ట్ర స్థాయి అధికారులు, వికారాబాద్, నారాయణపేట కలెక్టర్లు పలు అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహించారు. దీంతో పాటు ఇటీవల మెడికల్ కళాశాల భూ బాధితులకు పరిహారం అందించి, కాలేజీ పనులకు శ్రీకారం చుట్టారు.

**రూ.4,358.65 కోట్లతో అభివృద్ధి షురూ..**

కొడంగల్ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.4,358.65 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.2945.5 కోట్లు, పశువైద్య శాల ఏర్పాటుకు రూ.360 కోట్లు, ప్రధాన రోడ్లు, కల్వర్టుల ఏర్పాటుకు రూ.344.5 కోట్లు, ఆర్‌అండ్‌బీ అతిథి గృహాలకు రూ.6.8కోట్లు.. ప్రభుత్వాసుపత్రిని 50 పడకల నుంచి 220 పడకలుగా మార్చేందుకు, మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలలకు రూ.224.5కోట్లు, నియోజకవర్గంలో ఇతరత్రా 30 పనులకు రూ.213.2కోట్లు.. ఎస్సీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలకు రూ.90కోట్లు, గిరిజన గురుకుల పాఠశాలకు రూ.17.56కోట్లు, కోస్గిలో పాల్‌టెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా ఉన్నతీకరించేందుకు రూ.30కోట్లు, కోస్గిలో మహిళా డిగ్రీ కళాశాలకు రూ.11కోట్లు.. బొంరాసపేట్, దౌల్తాబాద్‌లో జూనియర్ కళాశాలలకు రూ.7.13 కోట్లు, కొడంగల్ మునిసిపల్ అభివృద్ధికి రూ.45 కోట్లు, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.18.50 కోట్లు, బురాన్‌పూర్‌లో పూలే బాలికల పాఠశాల, కొడంగల్‌లో అదనపు తరగతి గదుల కోసం రూ.48.45కోట్లు, కడా పరిధిలో ఇతరత్రా పనులకు రూ.16.25కోట్ల మంజూరుతో పనులు ప్రారంభమయ్యాయి.

# హైదరాబాద్‌లో పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారు

## రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తం

## తిట్టుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ



**శాసనసభ / హైదరాబాద్:** వరంగల్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గీసుగొండ, వరంగల్ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో మాత్రం ఇళ్లను కూల్చివేస్తోందని కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన గీసుగొండ మండలం ధర్మారం వద్ద పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల సభ్యత్వ సమీక్ష సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తిట్టుకోవటంలో, దిగజారుడు రాజకీయాల్లో పోటీపడుతున్నాయన్నారు.రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్ కుటుంబ, అహంకార పాలనను తిరస్కరించిన ప్రజలు కాంగ్రెసకు పట్టం కడితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహా పాలనను కొనసాగిస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుకు నిధులు ఎలా సమకూరుస్తారో స్పష్టత ఇవ్వడం లేదన్నారు. సింగరేణిని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచన కేంద్రానికి లేదని స్పష్టం చేశారు. అన్‌పార్లమెంటరీ భాషను వాడే రాజకీయ నాయకులు ఏ స్థాయిలో ఉన్నా వారి వార్తలను మీడియా నిషేధించాలని ఆయన సూచించారు.భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు.. ఆశీర్వచనం అందించారు. ఆ తర్వాత కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ భద్రకాళి ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరితే మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. అమ్మవారిని ప్రధాని నరేంద్రమోదీ దర్శించి ఆశీస్సులు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మంత్రి వెంట హనుమకొండ, వరంగల్ జిల్లాల బీజేపీ అధ్యక్షులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇది వాయిదాల సర్కార్

## రేవంత్ హయాంలో అటకెక్కిన ప్రభుత్వ పథకాలు

## ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు




**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలోని సర్కారు వాయిదాల మీద నడుస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు.సంగారెడ్డి జిల్లా అందోలు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అలయ్‌బలయ్ కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని వాయిదా వేస్తూ వాయిదాల ప్రభుత్వంగా కాంగ్రెస్ సర్కార్ పేరు గాంచిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో ఒక్క ఉచిత బస్సు తప్ప కొత్తగా ఒక్క పథకమూ ప్రారంభం కాకపోగా, బీఆర్ఎస్ కాలంలో అమలు చేసిన పథకాలూ అటకెక్కాయన్నారు. ఎన్నికల సందర్భంగా గతేడాది డిసెంబర్ 9 నుంచి రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ తీరా గెలవగానే రుణమాఫీని వాయిదా వేయగా, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తాజాగా ఈ ఏడాది డిసెంబరు 9 నాటికి వాయిదా వేశారని హరీశ్ చెప్పారు.ప్రతీయేటా రెండు లక్షల ఉద్యోగాలిస్తామన్న రేవంత్ గతంలో కేసీఆర్ వేసిన నోటిఫికేషన్ల తాలూకు 30 వేల ఉద్యోగాలు తప్ప కొత్తగా ఒక్కటీ ఇవ్వలేదన్నారు. సంవత్సరం గడుస్తున్నా నేటికీ ఇంకా జాబ్ కేలెండర్ విడుదల చేయలేకపోగా, ఇస్తామన్న నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతిని కూడా అమలు చేయడం లేదన్నారు. దసరా వేళ ఆర్టీసి టికెట్‌ధరలు విపరీతంగా పెంచి ప్రయాణికుల నుంచి వసూలు చేయడం దుర్మార్గమని హరీశ్‌రావు విమర్శించారు. హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ బస్సుచార్జీ సాధారణ రోజుల్లో రూ.300ఉండగా పండుగ వేళ ప్రభుత్వం రూ.420కి పెంచి ప్రయాణికులనుంచి ముక్కుపిండి వసూలు చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు.

### గురుకులాలను ఉంచుతారా..? ఊడగొడతారా..?

ప్రతి నియోజకవర్గంలో 2500 మంది విద్యార్థులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కడుతున్నామని సీఎం ప్రకటించడంపై అన్ని వర్గాల్లో అయోమయం నెలకొందని మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. తెలంగాణభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకోసం ఏర్పాటుచేసిన 1023 గురుకులాలను ఉంచుతారా? ఊడగొడతారా? చెప్పాలని ఆయన రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.



## పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం' లాంచ్ చేసిన చిరంజీవి

చిత్రనిర్మాత అభిషేక్ నామా తదుపరి దర్శకత్వం వహించిన నాగబంధం ఈరోజు గ్రాండ్‌గా ప్రారంభించబడింది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తారక్ సినిమాస్‌తో కలిసి NIK స్టూడియోస్ మరియు అభిషేక్ పిక్చర్స్‌పై కిషోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ఎపిక్ అడ్వెంచర్‌గా ఉంటుందని హామీ ఇచ్చారు. తన తొలి చిత్రం పెద్ద కాపుతో ప్రేక్షకులను మెప్పించిన విరాట్ కర్ణ, నభా నటేష్ మరియు ఈశ్వర్య మీనన్‌లతో కలిసి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, మరియు B.S. అవినాష్ కీలక పాత్రలో నటిస్తున్నారు.అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే మరియు సంభాషణలు రాశారు, ఆధ్యాత్మిక మరియు సాహసోపేత అంశాలను మిళితం చేశారు. భారతదేశంలోని 108 విష్ణు దేవాలయాల దాచిన సంపద నుండి ప్రేరణ పొందిన నాగబంధం అధిక ప్రొడక్షన్ విలువలు, అసాధారణమైన VFX మరియు అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలను అందిస్తుంది. చిత్ర సాంకేతిక బృందంలో సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రాఫర్‌గా, అభే సంగీత దర్శకుడిగా, సంతోష్ కామిరెడ్డి ఎడిటర్‌గా ఉన్నారు. రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్ 23న ప్రారంభమవుతుంది. పాన్-ఇండియాలో ఏకకాలంలో 2025కి తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళంలో ఈ చిత్రం విడుదల కానుంది.




## థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో 'దో పత్తీ'.. ట్రైలర్ చూశారా?

తొలిసారిగా ద్విపాత్రాభినయంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది బాలీవుడ్ కథానాయిక కృతి సనన్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'దో పత్తి'.మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతోన్న చిత్రమిది. దీనికి శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. కవలలైన అక్కా చెల్లెళ్ల గురించిన రహస్యాలను వెలికితీసే పోలీసు అధికారి పాత్రలో కనిపించనుంది కాజోల్. 'బ్లూ బటర్ ఫ్లై ఫిల్మ్స్' పతాకం పై కృతి నిర్మిస్తున్న తొలి చిత్రమిది. షహీర్ షేక్, తన్వీ అజ్మీ, బ్రిజేంద్ర కాలా కీలక పాత్రలు పోషించారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం అక్టోబరు 25న ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా సోమవారం చిత్ర ట్రైలర్‌ను నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది.



## 12M+ వ్యూస్ ని సొంతం చేసుకున్న 'విశ్వంభర' టీజర్




మెగాస్టార్ చిరంజీవి తన తదుపరి చిత్రాన్ని బింబిసార సినిమాతో ప్రఖ్యాతి గాంచిన వసిష్ఠ మల్లిడి దర్శకత్వంలో చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే.సోషియో-ఫాంటసీ థ్రిల్లర్ ట్రాక్ లో రానున్న ఈ చిత్రానికి 'విశ్వంబర' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు. ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఇటీవలే మూవీ మేకర్స్ ఈరోజు టీజర్‌ను విడుదల చేశారు.MM కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో కలిపి చిరు మనోహరమైన లుక్‌లు ఇంపాక్ట్‌ని చాలా రెట్లు పెంచాయి. ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు యూవీ క్రియేషన్స్ ఈ సినిమాపై భారీ ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. తాజాగా ఇప్పుడు ఈ సినిమా టీజర్ యూట్యూబ్ లో 12 మిలియన్ వ్యూస్ తో టాప్ ట్రేండింగ్ వన్ పోసిషన్ లో ఉన్నట్లు సమాచారం.ఈ విషయాన్ని తెలియజేసేందుకు మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసారు.ఈ చిత్రంలో చిరంజీవికి జోడిగా త్రిష కృష్ణన్ నటిస్తుంది. ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, ఈషా చావ్లా, అశ్రిత వేముగంటి నందూరి మరియు కునాల్ కపూర్‌ల ఈ సినిమాలో కీలక పత్రాలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి అకాడమీ అవార్డ్-విజేత MM కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు. UV క్రియేషన్స్ భారీ స్థాయిలోఈ చిత్రాన్ని నిర్మిస్తుంది.

## సూర్య సినిమా కోసం ఏఐ టెక్నాలజీ.. ఏకంగా ఎనిమిది భాషల్లో..



స్టార్ హీరో సూర్య లకు ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. సూర్య వస్తుందంటే చాలు ఆడియన్స్ లో తెలియని ఆసక్తి ఉంటుంది. సూర్యకు తెలుగులోనూ మంచి ఫ్యాన్ బేస్ ఉంది.ఆయన లు తెలుగు లోనూ మంచి విజయాలను రాబడుతుంటాయి. గజినీ నుంచి సూర్య క్రేజ్ డబుల్ అయ్యింది. సూర్య నటించిన లు తమిళ్‌తో పాటు తెలుగులోనూ ఒకే టైంలో విడుదల అవుతుంటాయి. ఇక సూర్య ఇప్పుడు కంగువ అనే తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇప్పటికే ఈ నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ పై అంచనాలను పెంచేశాయి. ఇక ఈ మూవీలో ఒక పాత్రలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు.కంగువ మూవీ నిర్మాత జ్ఞానవేల్ ఇచ్చిన అప్‌డేట్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. కంగువ చిత్రానికి సిరుత్తై శివ దర్శకత్వం వహిస్తున్నారు. రాజు కాలం నాటి కథతో రూపొందుతున్న ఈ ను భారీ వ్యయంతో రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. దిశా పఠానీ, బాబీ డియోల్, కోవై సరళ, యోగి బాబు, రెడ్డిన్ కింగ్స్లీ, నటరాజన్ సుబ్రమణియన్, జగపతి బాబు, కెఎస్ రవికుమార్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కంగువతో పాటు సూర్య 44 అనే లోనూ నటిస్తున్నాడు.10కి పైగా భాషల్లో త్రీడీ టెక్నాలజీతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సూర్య 13 డిఫరెంట్ లుక్స్‌లో కనిపించనుండడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని గత పొంగల్‌లోనే విడుదల చేయాలని భావించారు. అయితే సెట్‌లో సూర్యకు చిన్న గాయం కావడంతో అనుకున్న ప్రకారం షూటింగ్ పూర్తి చేయలేకపోయాడు. దాంతో విడుదల వాయిదా పడింది. ఇదిలా ఉంటే తాజాగా నిర్మాత జ్ఞానవేల్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. దర్శకుడు సిరుత్తై శివ సూర్య కోసం ఒక భయంకరమైన టైటిల్ కార్డ్‌ను డిజైన్ చేశారు. అలాగే ఈ కోసం సూర్య స్వయంగా 8 భాషల్లో తన గాత్రాన్ని అందించాడు. మేము ఇతర భాషలలో AI టెక్నాలజీ ఉపయోగిస్తున్నాము. నార్త్ ఇండియాలో 3500కి పైగా థియేటర్లలో కంగువ విడుదల కానుంది అని తెలిపారు.

## ఆ వార్తల్ని ఖండించిన నాగ చైతన్య టీమ్



నాగ చైతన్య మరో వెబ్‌సిరీస్‌లో నటించనున్నారని, ఈ మేరకు ఆ ప్రాజెక్టుకు సంతకం చేశారంటూ వచ్చిన వార్తలపై నటుడి టీమ్ స్పందించింది.నిజం కాదంటూ ఈ వార్తలను ఖండించింది. చైతన్య ప్రస్తుతం 'తండేల్' సినిమాపైనే దృష్టి సారించారని స్పష్టం చేసింది. నాగ చైతన్య నటించిన తొలి వెబ్‌సిరీస్ 'దూత' ప్రేక్షకులకు థ్రిల్ పంచింది. ఆ విజయోత్సాహంతోనే మరో సిరీస్‌లో నటించేందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటూ ఇటీవల వార్తలొచ్చాయి. అయితే టీమ్ వాటికి చెక్ పెట్టింది.పాన్ ఇండియా స్థాయిలో 'తండేల్' చందూ మొండేటి దర్శకత్వంలో 'తండేల్' పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోంది. శ్రీకాకుళం జిల్లా డి. మత్స్యలేశం గ్రామంలో చోటు చేసుకున్న పలు సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. దేశభక్తి అంశాలతో నిండిన ప్రేమకథతో రూపొందుతున్న ఈ సినిమాలో రాజు అనే మత్స్యకారుడిగా చైతన్య నటిస్తున్నారు. సాయి పల్లవి హీరోయిన్.

## ఆ సినిమాలో నన్ను తొలగించి కాజల్‌ను తీసుకున్నారు: రకుల్ ప్రీత్ సింగ్

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్..గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడించారు."ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను దిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి దిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్నిరోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్- కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. సినిమా అనేది ఓ వ్యాపారం.. ఇందులో కొత్తగా పరిశ్రమకు వచ్చిన అమ్మాయిలకు ఇలా జరగడం సహజమే. నాకు ఎన్నోసార్లు ఇలా జరిగింది. ఒక అవకాశం పోయినా.. దానికి మించింది మన కోసం ఎదురుచూస్తుంటుందని నేను భావిస్తా" అని రకుల్ చెప్పారు.గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడించారు. "సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం" అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఇది విడుదల కానుంది.

## బాబర్ అజామ్‌ను జట్టు నుంచి తప్పించలేదు.. రెస్ట్ ఇచ్చాం:పాక్ అసిస్టెంట్ కోచ్



ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో పాక్ ఇన్నింగ్స్ ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బాబర్ అజామ్ 30, 5 పరుగులే చేశాడు.దీంతో ఇంగ్లాండ్‌తో మిగతా రెండు టెస్టుల కోసం ప్రకటించిన పాకిస్థాన్ జట్టులో ఈ మాజీ కెప్టెన్‌కు చోటు దక్కలేదు. ఈ తరం అగ్రశ్రేణి బ్యాటర్లలో ఒకడిగా పేరు తెచ్చుకున్న బాబర్‌ను జట్టులోకి తీసుకోకపోవడంపై పీసీబీపై విమర్శలు వస్తున్నాయి. దీంతో ఈ అంశంపై పాక్ అసిస్టెంట్ కోచ్ అజార్ మహమూద్ స్పందించాడు. బాబర్ అజామ్‌ను జట్టు నుంచి తప్పించలేదని, భవిష్యత్‌లో ఉన్న సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని విశ్రాంతి ఇచ్చామని తెలిపాడు. కొంతకాలంగా ఫామ్‌లో లేని బాబర్ అజామ్ టెస్టుల్లో గత 18 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు."బాబర్ అజామ్ మా నంబర్ వన్ ఆటగాడు. ఆ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. టెక్నిక్, సామర్థ్యపరంగా అతడు నాణ్యమైన ఆటగాడు. మా టీమ్ ముమ్ముందు చాలా సిరీస్‌లు ఆడాల్సి ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకునే బాబర్‌కు విశ్రాంతి ఇవ్వడానికి ఇది ఉత్తమమైన సమయమని సెలక్షన్ కమిటీ నిర్ణయించింది. త్వరలో మాకు ఆస్ట్రేలియా టూర్ ఉంది. తర్వాత జింబాబ్వే, దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లాలి. అవి మాకు ముఖ్యమైన సిరీస్‌లు. బాబర్‌ను తప్పించలేదు. విశ్రాంతి ఇచ్చాం. గత కొన్ని నెలలుగా జరుగుతున్న పరిణామాలను టీమ్ మేనేజ్‌మెంట్ అర్థం చేసుకుంటోంది. బాబర్ ఆడటానికి సిద్ధంగా ఉన్నాడు. కానీ, అతనికి విశ్రాంతి ఇవ్వాలని పాకిస్థాన్ టీమ్ నిర్ణయం తీసుకుంది" అని అజార్ పేర్కొన్నాడు.ఫకర్ జమన్‌కు నోటీసులు మరోవైపు, బాబర్ అజామ్‌ను జట్టులోకి తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పాక్ ప్లేయర్ ఫకర్ జమన్ ఎక్స్‌లో పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. దీనిపై వివరణ ఇవ్వాలని పీసీబీ అతడికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. "స్టార్ ప్లేయర్‌ను పక్కనపెట్టాలన్న నిర్ణయం.. జట్టులో ప్రతికూల సందేశాన్ని పంపుతుంది. మన కీలక ఆటగాళ్లను అణగదొక్కడం కంటే.. వారిని కాపాడుకోవడంపై దృష్టిపెట్టాలి" అని ఫకర్ జమన్ పోస్టు పెట్టాడు. ఇక ,పాకిస్థాన్, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్టు అక్టోబర్ 15న ప్రారంభంకానుంది.

## టెస్టు క్రికెట్‌లో టీమ్‌ఇండియాకు ఒక బ్యాటింగ్ స్టైల్ అంటూ లేదు: కోచ్ గంభీర్



బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన టీమ్‌ఇండియా ఇప్పుడు న్యూజిలాండ్‌తో సిరీస్‌కు సిద్ధమవుతోంది. బుధవారం (అక్టోబరు 16) నుంచి ఇరుజట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. బంగ్లాతో కాన్పూర్‌లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో టీమ్‌ఇండియా బ్యాటర్లు విధ్వంసం సృష్టించిన సంగతి తెలిసిందే. కివీస్‌తో సిరీస్‌లో అంతే దూకుడుగా ఆడతారా? అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో భారత బ్యాటింగ్ తీరు గురించి కోచ్ గౌతమ్ గంభీర్ మాట్లాడాడు. టెస్టుల్లో టీమ్‌ఇండియాకు నిర్దిష్టంగా ఒక బ్యాటింగ్ స్టైలంటూ లేదన్నాడు. అనుకుంటే ఒక్క రోజే 400 పరుగులు చేయడంతోపాటు అవసరమైతే ఓటమిని తప్పించుకోవడానికి రెండ్రోజుల పాటు బ్యాటింగ్ చేయాలని కోరుకుంటున్నామని గంభీర్ తెలిపాడు."మేము ఒక రోజులో 400 పరుగులు చేయాలనుకుంటున్నాం. అవసరమైతే ఓటమి నుంచి తప్పించుకోవడానికి (డ్రా కోసం) రెండు రోజుల పాటు బ్యాటింగ్ చేయగలిగిన జట్టుగా ఉండాలని కోరుకుంటున్నాము. టీమ్‌ను ఆ విధంగా తయారుచేయడంపై దృష్టిసారించాం. జట్టు అలా ఉంటేనే అసలైన టెస్ట్ క్రికెట్ మజా వస్తుంది. మా డ్రెస్సింగ్ రూమ్‌లో ఈ రెండింటినీ చేయగల బ్యాటర్లున్నారు. మొదటి ఉద్దేశం ఎల్లప్పుడూ గెలవడమే. ఒకవేళ డ్రా కోసం ఆడాల్సిన పరిస్థితి ఏర్పడితే ఇది (డిఫెన్స్‌గా ఆడటం) రెండో ఆప్షన్. సహజమైన ఆటను ఆడాలనుకునే క్రికెటర్లను ప్రోత్సహిస్తాం. ఒక రోజులో 400-500 పరుగులు చేయగల ఆటగాళ్లను మనం ఎందుకు వెనక్కి నెట్టాలి. టీ20 క్రికెట్ పరంగా మేము ఈ హై రిస్క్ తీసుకుంటున్నాం. కానీ, టెస్టుల్లో అప్పుడప్పుడు 100కే ఆలౌటయ్యే పరిస్థితి రావొచ్చు. అప్పుడు డ్రా కోసం ఆడి వినోదం పంచాలనుకుంటున్నాం" అని గంభీర్ వివరించాడు. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి టెస్టు అక్టోబరు 16న బెంగళూరు వేదికగా ప్రారంభంకానుంది.

## కోహ్లిలో ఆ పరుగుల దాహం ఎప్పుడూ ఉంటుంది : మద్దతుగా నిలిచిన గంభీర్



బంగ్లాతో టెస్టు సిరీస్ లో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పెద్దగా రాణించలేదు. అయితే..న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో అతడు తిరిగి పుంజుకుంటాడని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆశాభావం వ్యక్తంచేశాడు. త్వరలో కివీస్, ఆసీస్‌లతో జరిగే సిరీస్‌ల్లో విరాట్ కోహ్లీ తిరిగి ఫామ్‌లోకి వస్తాడని గంభీర్ పేర్కొన్నాడు. "కోహ్లీ పట్ల నా ఆలోచనలు ఎంతో స్పష్టంగా ఉన్నాయి. అతడు ప్రపంచస్థాయి క్రికెటర్. సుదీర్ఘకాలం గొప్పగా రాణించిన ఆటగాడు. అరగేంట్రం చేసినప్పుడు ఉన్న పరుగుల దాహం అతడిలో ఇప్పటికీ ఉంది. శ్రీలంకతో మ్యాచ్‌లో అరగేంట్రం చేసినప్పుడు అతడితో కలిసి బ్యాటింగ్ చేయడం నాకు గుర్తింది. అతడిలో పరుగుల దాహం ఎప్పటికీ ఉంటుంది. వచ్చే సిరీస్‌ల్లో అతడు భారీగా పరుగులు సాధించాలనే ఆకలితో ఉంటాడు" అని గంభీర్ పేర్కొన్నాడు.కోహ్లీ ఈ ఏడాదిలో మూడు టెస్టులు ఆడాడు. 50ం స్కోర్లను సాధించలేకపోయాడు. దీంతో అతడి ఫామ్‌పై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అతడికి మద్దతుగా గంభీర్ నిలిచాడు. ఈ నెల 16 నుంచి న్యూజిలాండ్‌తో భారత్ మూడు టెస్టులు ఆడనుంది. తొలి టెస్టు బెంగళూరులో జరగనుంది. ఆ తర్వాత నవంబర్‌లో భారత్-ఆస్ట్రేలియాల మధ్య బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది.గంభీర్‌కు జైషా శుభాకాంక్షలు..టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతంగంభీర్ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా బీసీసీఐ కార్యదర్శి జైషా అతడికి శుభాకాంక్షలు తెలిపారు. 'మా ప్రధాన కోచ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు. భారత క్రికెట్ భవిష్యత్‌ను రూపొందించే మరో సంవత్సరం ఇక్కడ ఉంది. మీకు ఎల్లప్పుడూ విజయాలు తోడుండాలని కోరుకుంటున్నాను" అని జైషా ఎక్స్‌లో పోస్టు చేశారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918






తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| మంగళవారం 15 అక్టోబర్ - 2024 || పేజీలు : 4


# కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కంపెనీని
# సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

## - స్వాగతం పలికిన ఫాక్స్ కాన్ సిబ్బంది, అధికారులు







**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కరలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి, హైదరాబాద్ శివారు కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీని సోమవారం సందర్శించారు. ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సమావేశమై ఫిట్ కేకే పార్క్, ఫాక్స్ కాన్ ఇంటర్నెట్ టెక్నాలజీ, కొంగరకలాన్ పార్క్ కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పించడంలో అన్ని విధాలుగా సహకరిస్తామని మరోసారి భరోసా ఇచ్చారు. కంపెనీ విస్తరణలో భాగంగా తెలంగాణలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ఫాక్స్ కాన్ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. సీఎం పర్యటన సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ప్రభుత్వ ఐటీ విభాగం ఉన్నతాధికారులు, ఫాక్స్‌కాన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చండూర్ మండలం పరిధిలో అత్యధికంగా వేలంపాట పలికిన

## గ్రామం గొల్ల గూడెం - మాదగోని వెంకన్న





**చండూర్ అక్టోబర్ 14 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండలం పరిధిలోని గొల్ల గూడెం గ్రామంలో దేవి శరన్నవరాత్రులు ముగించుకొని అమ్మవారు ధరించినటువంటి వస్త్రాలు, ఆభరణాలు, మెట్టెలు, పట్టీలు, కలశం చెంబు, పలక ముక్కుపుడక, వేలంపాట వెయ్యగా మె-ుత్తం రూపాయలు 4,18,856/- రావడం జరిగింది.దీనిలో భాగంగా శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ధరించినటువంటి వస్త్రం రూపాయలు 1,20,000/- వేలంపాటలో నరాముల నగేష్ తండ్రి మారయ్య విజేతగా నిలిచారు! చండూరు మండలం లోనే మా గ్రామం వేలంపాటలో అత్యధికంగా ఉండడం చాలా సంతోషంగా ఉందని! గ్రామస్తులైన! బిజెపి ఓబీసీ మోర్చా చండూరు మండల అధ్యక్షులు మాదగోని వెంకన్న గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగడిపేటలో ఘనంగా దసరా వేడుకలు



**చండూరు అక్టోబర్ 14( శాసనసభ న్యూస్ ) :** చండూరు మున్సిపాలిటీ అంగడిపేట గ్రామంలో శనివారం దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని జమ్మి చెట్టుకు పూజలు చేసిన గ్రామ పెద్దలు అందరికీ జమ్మిని పంచుతూ ఆప్యాయంగా అలాయ్ బలయ్ చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ బొయపల్లి రామచంద్రం గౌడ్ 5వ వార్డు కౌన్సిలర్ అనంత మంగమ్మ గిరిధర్ బోయపల్లి అనంత్ కుమార్( రాజన్న ) బోయపల్లి వెంకటాన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్ర శేఖర్ గౌడ్ బోయపల్లి శేఖర్ బెల్లలా కోటేష్ నకిరేకంటి రామలింగం ఇరిగి రామన్న ఇరిగి వెంకటేశం ఇరిగి శంకర్ ఇడికూడా నరేందర్ సింగాపురం శేఖర్ రెడ్డి చిదేళ్ళ వెంకన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మునుగోడు నియోజకవర్గం

# ఎమ్. ఎల్.ఏ. శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి






**చండూర్ అక్టోబర్ 14 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని బంగారి గడ్డ గ్రామ అబివృద్ధి కమిటి ఎన్నిక కార్యక్రమంలో భాగంగా మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం. సోమవారం రొజున మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము ఆధ్వర్యం లో బంగారి గడ్డ గ్రామాభివృద్ధి కమిటి ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ఎమ్. ఎల్. ఏ.శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజక వర్గ అభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్, విధ్యుత్ సమస్యల పరిష్కారం కోసం 65కోట్లు, లింకు రోడ్ల మంజూరు చేయించటం, చండూరు మున్సి పాలిటీ లో జరిగే పనుల కోసం సంభందిత కాంట్రాక్టరు కు బిల్లు ఇప్పించి పనులు ప్రారంభించేలా కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మాజి మండల అధ్యక్షుడు శ్రీ పల్లె వెంకన్న, మాజీ సర్పంచ్ లు భూత రాజ్ ఆంజనేయులు, సాపిడి రాములు,బొమ్మరబోయిన సైదులు, మాజి ఎమ్.పి.టి సి. ఇరిగి రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ బోయపల్లి చెన్నయ్య , కాంగ్రెస్ పార్టి సీనియర్ నేతలు బోయపల్లి రాములు, సుంకరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో ఫిర్యాదులతో సత్వర న్యాయం





### - జిల్లా కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, అక్టోబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (40) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ

మంగళవారం 15 అక్టోబర్ - 2024

## చండూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులులి



**చండూర్ అక్టోబర్ 14 ( శాసనసభ న్యూస్ ) :** చండూరు మున్సిపాలిటీ ఆంగడిపేట గ్రామంలో ఆదివారం చండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగి వెంకటేశం ఇరిగి శంకర్ దేవి నవరాత్రులు సందర్భంగా దుర్గామాతను దర్శించుకొని గ్రామా ప్రజలందరు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ కమిటీ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగి వెంకటేశం ఇరిగి శంకర్ పాల్గొన్నారు.

## రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, ములుగు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముంది.మంగళ, బుధవారాల్లో ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్‌తోపాటు నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవొచ్చు.ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంలో పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టం నుంచి 5.8 కి.మీ. ఎత్తు వరకు ఓ చక్రవాతపు ఆవర్తనం కేంద్రీకృతమైంది. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి గాలులు వీస్తున్నాయి.

## అవులకు,బర్రెలకు గాలికుంటు నివారణ టీకాలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** 15-10 -2024 వతేది మంగళవారం నుండి 14-11-2024 వరకు తెలంగాణ ప్రభుత్వ పశు సంవర్ధకశాఖ ఇబ్రహీం పట్నం అద్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం యందు ఉన్న పెద్ది పశువులు (బర్రలు,ఆవులు) లకు గాలికుంటు నివారణ టీకాలు వేయబడును. ఈ అవకాశమును రైతు సోదరులు వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ ఇబ్రహం పట్నం సహాయ సంచాలకులు డా. వసంతుకుమారి, పశువైద్య అదికారి, డా ఆనందరెడ్డి, డా.సరిత తెలియ జేసారు. 15, 16, 17, 18, 19 తేదిలలో ఎలిమినేడు, కొంగరకలాన్, ఇబ్రహీంపట్నం, దండు మైలారం , 21, 22, 23, 24, 25 తులేకలాన్, ఆదిభట్ల,శేరిగుడ, రాయపోల్ , 26, 28, 29, 30 తుర్కగూడ, మంగల్ పల్లి, పోల్కంపల్లి, సీతారాంపేట్, 1,2,4,5 తేదిలలో చర్ల పటేల్ గూడ, నాగన్ పల్లి, బొంగులూర్, రాందాస్ పల్లి, కర్ణగూడ, ఖానపూర్, 6,7,8,9,11, తేదీలలో కప్పాడు. ముకునూర్, నెర్రపల్లి, పొచారం,ఉప్పరిగూడ, 12, 13, 14 తేదిలలో మిగిలిన పశువులకు పశు సంవర్ధక శాఖ అద్వర్వంలో 4 బృందాలుగా గ్రామల వారిగా వచ్చి టీకాలు వేస్తారు. ఈ అవకాశం రైతుసొదరులు వినియోగించుకొని గాలికుంటు రోగాలు సంపూర్ణ నిర్ధారణ కోసం సహకరించాలని డాక్టర్లు తెలయజేసారు.

## జై భీమ్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

- యూత్ అధ్యక్షనిగా మరాఠి వివేక్
- యూత్ అభివృద్ధికి,అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి
- యూత్ నిబంధనలకు కట్టుబడి పని చేస్తాం.



**యాచారం,అక్టోబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** యాచారం మండలం నందివనపర్తి గ్రామం ఎస్సీ కాలనీలోని జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సీనియర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షునిగా మరాఠి వివేక్, ఉపాధ్యక్షుడు తెలగమల్ల పృధ్వి, ప్రధాన కార్యదర్శి భూపతి గౌతమ్,సహాయ కార్యదర్శి : పెరుమాళ్ళ శ్రీకాంత్, మధుకర్, కోశాధికారి మరాటి అరుణ్,సాంస్కృతిక కార్యదర్శి పంబాల శివాజీ,తెలగమల్ల కార్తీక్,గుండె మధు,ప్రచార కార్యదర్శి తెలగమల్ల ప్రశాంత్,భూపతి నందు, శ్రీశైలం,ఆటల కార్యదర్శి భూపతి జీవన్, మరాటి నవీన్,పంబాల శివలింగం పెరుమాళ్ళ వంశీ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. యూత్ అభివృద్ధికి,అంబేద్కర్ ఆశయ సాధనాలకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే నాతో నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా ఎన్నుకున్న యూత్ సీనియర్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యూత్ నిబంధనలకు కట్టుబడి పనిచేసి జై భీమ్ యూత్ కి మంచి పేరు తీసుకోస్తామని చెప్పారు.కార్యక్రమంలో సీనియర్ సభ్యులు కాలే యాదయ్య, రాధాకృష్ణ, పంబల యాదయ్య,ఆంజనేయులు,బండి అలెగ్జాండర్, మరాఠీ గణేష్, కిరణ్,తెలగమల్ల నరేందర్,ప్రవీణ్, శేఖర్,భూపతి రామకృష్ణ,శ్రావణ్,కృష్ణ,శివ,భరత్,పెరుమాండ్ల విక్రమ్,శెట్టిమళ్ల శ్రీకాంత్, గుండె క్రాంతి కుమార్, ప్రశాంత్,పవన్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ గార్డెన్స్ లో కంకణాల దశరథమ్మ దశదినకర్మ

## - దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన గుత్త సుఖేందర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, రవీంద్ర కుమార్ పలువురు నాయకులు.





**చింతపల్లి, అక్టోబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కంకణాల వెంకటరెడ్డి మాతృమూర్తి కంకణాల దశరథమ్మ పరమపదించిన విషయం తెలిసినదే. సోమవారం మదనాపురం గ్రామ సమీపంలో ఉన్న సిద్ధార్థ దశరథ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరయ్యారు. సోమవారం గొల్లపల్లిలో దశరథమ్మ తనయుడు కంకణాల వెంకట్ రెడ్డి శాస్త్రోక్తంగా క్రతువు నిర్వహించి, సిద్ధార్థ గార్డెన్స్ కు కుటుంబ సమేతంగా విచ్చేసి మాతృమూర్తి దశరథమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీమంత్రి జగదీష్ రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పార్టీలకతీతంగా పలువురు నాయకులకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు భారీ సంఖ్యలో హాజరై దశరమ్మ చిత్రపటానికి నివాళు లర్పించి, కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి దశరథమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# త్వరలో మంత్రి వర్గ విస్తరణ



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్కుమార్ గౌడ్ తెలిపారు. వీలైనంత త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. దసరా కానుకగా జిల్లాకు త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, కళాశాల మంజూరు చేయించనున్నట్టు తెలిపారు. మ్యానిఫెస్టోలో లేని హామీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50వేల వరకు ఉద్యోగాలు కల్పించినట్టు తెలిపారు. రుణ మాఫీ విషయంలో ప్రతిపక్షాలు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియాని సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారని, పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బీఅర్ఎస్కు నష్టం జరుగుతుందన్నారు. జిల్లా పారిశ్రామిక అభివృద్ధిపై త్వరలో సీఎంతో చర్చిస్తామని తెలిపారు. ప్రాణహిత 20, 21వ ప్యాకేజీ పనులు వేగవంతం చేయిస్తామన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల ఆవశ్యకత ఉందని, స్టేడియం నిర్మాణానికీ ప్రయ త్నం చేస్తున్నట్టు చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను మభ్యపెడుతున్నాయని, ఆర్వోబీ విషయంలో కేంద్రం నిర్లక్షంగా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కావాల్సిన అవసరం ఉందని, ఎంపీ అరవింద్ ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మెన్ మానాల మోహన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మెన్ తహెర్ బిన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, నుడా చైర్మెన్ కేశ వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి ముక్కుపుడకను దక్కించుకున్న

# అనిరెడ్డి స్వప్న కరుణాకర్ రెడ్డి



**మంచాల, అక్టోబర్ 14 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మంచాల మండలం లింగంపల్లి గ్రామంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి చివరి రోజు శోభాయాత్ర కంటే ముందు దుర్గమాత నిత్య పూజలతో శరన్నవరాత్రులు ముగిసిన నేపథ్యంలో అమ్మవారి వస్తువుల వేలం వేయడం జరిగింది. ఈ వేలం పాటలో అమ్మవారి ముక్కుపుడక ను అనిరెడ్డి ప్రమీల ఎల్లారెడ్డి కుమారుడు అని రెడ్డి స్వప్న కరుణాకర్ రెడ్డి దంపతులు 1.50000 వేల రూపాయల కు వేలం పాట పాడి అమ్మవారి ముక్కుపుడకను కైవసం చేసుకున్నారు. దుర్గామాత కమిటీ సభ్యులు వేలం పాట పాడిన వారిని శాలువాలతో సత్కరించి అమ్మవారి ముక్కుపుడకను అందజేశారు. వేద బ్రాహ్మణులచే ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శోభాయాత్రలో పాల్గొని నిమజ్జనం నిర్వహించారు.

# ప్రయివేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** ప్రయివేటు ఉద్యోగాలులో వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనుసూయ సీతక్క తెలిపారు.సోమవారం సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్ ను ఆమె ఆవిష్కరించారు. మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్లైన్లో పదిమందికి నియామక ఉత్తర్వులు అందజేశారు. వికలాంగులు ఆన్ లైన్ జాబ్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుంటే వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. సంక్షేమ నిధుల్లో వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. వికలాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో రూ.50 కోట్లు వెచ్చిస్తున్నట్టు తెలిపారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామనీ, ఆ ప్రక్రియను మొదలు పెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తదితరులు పాల్గొన్నారు.